

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 12 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 2

# క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో పోలీస్ బందోబస్త్ ను పర్యవేక్షిస్తున్న అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** వైరా మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఎన్నికల నేపథ్యంలో పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను అడిషనల్ డీసీపీ (లా &ఆర్డర్) ప్రసాద్ రావు సందర్శించి పోలీస్ బందోబస్త్ పర్యవేక్షిస్తున్నారు. పల్లిపాడు లో ఎన్నికల భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛా యుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని,అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్

- జిల్లాలోని 5 మునిసిపాలిటీలలో మొత్తం పోలింగ్ 82.50 శాతం నమోదు
- ఏదులాపురం మునిసిపల్ లోని పోలింగ్ స్టేషన్ ను క్షేత్ర స్థాయిలో, కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి మునిసిపల్ ఎన్నికల పోలింగ్ సరళిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక మునిసిపల్ ఎన్నికల పోలింగ్ ఖమ్మం జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో 5 మున్సి పాలిటీలలోని 116 వార్డులకు జరిగిన పోలింగ్ లో మొత్తం 82.50 శాతం ఓటింగ్ నమోదైందని అన్నారు.ఉదయం 9 గంటల వరకు 15.37 శాతం, 11 గంటల వరకు 37.10 శాతం, మధ్యాహ్నం 1 గంట వరకు 59.41 శాతం పోలింగ్ నమోదైందని, సాయంత్రం 3 గంటల వరకు 72.93 శాతం పోలింగ్ నమోదైందని, 5 గంటల వరకు 82.30 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు.పోలింగ్ ముగిసే సమయానికి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని,మొత్తంగా ఖమ్మం జిల్లాలో 1,41,875 మంది ఓటర్లకు గాను

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



117043 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోగా, ఇందులో 55,506 మంది పురుష ఓటర్లు, 61,520 మంది మహిళా ఓటర్లు, 17 మంది ఇతరులు ఉన్నారు. మొత్తంగా జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 82.50 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు.పోలింగ్ జరిగిన ఏదులాపురం మున్సిపాలిటీలో 85.45 శాతం,వైరా మున్సిపాలిటీలో 83.71 శాతం,సత్తుపల్లి మున్సిపాలిటీలో 77.81 శాతం,కల్లూరు మున్సిపాలిటీలో 87.08 శాతం,మధిర మున్సిపాలిటీలో 78.19 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు.పోలింగ్ ప్రశాంతంగా

మిగతా 2 లో...

# కామేపల్లి పీహెచ్ సీ నీ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఖమ్మం డిహెచ్ఎంఓ డాక్టర్ రామారావు



**కామేపల్లి, ప్రజాజ్యోతి :** కామేపల్లి మండల పరిధిలోని పి హెచ్ సి సెంటర్ ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది మండల కేంద్రంలో గల పి హెచ్ సీ నందు అన్ని భాగాలను పరిశీలించి ప్రతి సమస్యను అడిగి తెలుసుకున్నారు ఇన్ పేషెంట్ వార్డు ల్యాబ్ లను స్టోర్ రూమ్ లను పరిశీలించి తగు సూచనలు వివరించడం జరిగింది వేసవికాలం దృష్ట్యా ప్రజలకు వడదెబ్బ తలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మరియు ఇంటర్మీడియట్ అవుతున్న విద్యార్థులకు వేసవి కాలంలో పరీక్షల దృష్ట్యా తగు జాగ్రత్తలు పాటించాలని సూచనలు ఇచ్చారు విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో కావాల్సిన అన్ని వస్తువులను ఏర్పాటు చేయాలని సూచనలు ఇచ్చారు పరీక్ష కేంద్రాలలో మెడికల్ కిట్లు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అధికారులను సూచనలు ఇచ్చారు హెచ్ ఓ కే వెంకటేశ్వర్లు పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ తనుషా సూపర్వైజర్ రాధాకృష్ణ నర్సింగ్ ఆఫీసర్ పుష్పలత హెల్త్ అసిస్టెంట్ తిరుమలయ్య శ్రీనివాస్ ఏఎన్ఎం రమణ ఉష ఉమామహేశ్వర మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

- అత్యధిక పోలింగ్ 86.97%
- పటిష్ట బందోబస్తులో మున్సిపల్ ఎన్నికలు
- ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే రాగమయి







**సత్తుపల్లి ఫిబ్రవరి11(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికలు బుధవారం ప్రతిష్ట బందోబస్తు నడుము ప్రశాంతంగా ముగిసినవి. 23 వార్డ్లకు గాను 84 మంది అభ్యర్థులు కాంగ్రెస్,బి ఆర్ ఎస్,బిజెపి అన్ని వార్డుల నుండి పోటీ చేయగా 28,830 మంది ఓటర్లు ఉండగా, అత్యధిక పోలింగ్ 86.97% ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్, సిఐ తుమ్మల శ్రీహరి పట్టిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికలను ముగించారు. 23 వార్డ్ లో కలిపి పురుషులు 13620, మహిళలు15,195 అత్యధికంగా మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకొని ఉన్నారు. స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయం త్రం ఐదు గంటల వరకు ఓటు హక్కును నిర్ణయించగా 5 గంటలకు పోలింగ్ ముగించారు. పోలీస్ బందోబస్తు నడుము బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూమ్ కు తరలించారు. శుక్రవారం మున్సిపాలిటీ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో వాటిని లెక్కిం చి అభ్యర్థుల ఫలితాలను వెల్లడిస్తారు. అప్పటివరకు అభ్యర్థులు వేచి చూడాల్సిందే. సత్తుపల్లి ప్రజలు తమ ఓటును వేసి ఎవరికి పట్టం కడతారో, వేచి చూడాలి. ఎలక్షన్ సరళని గంట,గంటకు పరిశీలిస్తూ ఏసిపి ఎటువంటి గొడవలు జరగకుండా జాగ్రత్తలు వహించారు. వయోవృద్ధులకు, వికలాంగులకు వీల్ చైర్ ఏర్పాటు చేసి వారికి ముందుగా ఓటు వినియోగించుకునే విధంగా సిబ్బంది సహకరించారు.

# ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్

(మొదటి పేజీ తరువాయి...)

జరిగేలా కలెక్టరేట్ నుంచి నిరంతరం మానిటరింగ్ చేయడం జరిగిందని అన్నారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పురపాలక ఎన్నికల్లో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంను తనిఖీ చేసి ఓటింగ్ సరళిని పరిశీలించి, పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు కల్పించిన వసతులను పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్, ఎన్నికల సాధారణ పరిశీలకులు పవన్ కుమార్ కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను పరిశీలించారు. వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ లో డిఆర్ఓ పద్మశ్రీ, సిపిఓ శ్రీనివాస్,టెక్నీకల్ మేనేజర్ హనుమా చారి,ఈడిఎం దుర్గాప్రసాద్,టెక్నికల్ టీం సభ్యులు,సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# రోడ్డుపై అడ్డంగా ఉన్న కంపచెట్లను తొలగించిన సర్పంచ్



**కామేపల్లి ప్రజా జ్యోతి** కామేపల్లి మండలంలోని సాతాని గూడెం గ్రామపంచాయతీ పరిధిలో రోడ్డుపై ఉన్న కంపచెట్లను జెసిబి సహాయంతో తొలగించడం జరిగింది ఆర్ అండ్ బి రోడ్డు నుండి సాతాను గూడెం ఊరిలోకి వచ్చే రోడ్డుకి ఇరువైపులా ఉన్న కంపచెట్లను సాతాను గూడెం సర్పంచ్ భూక్య రెడ్యా జెసిబి సహాయంతో కంప చెట్లను తొలగించడం జరిగింది ముఖ్యంగా రహదారికి అడ్డంగా కంపచెట్లు ఉండడంతో వాహనదారులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని గ్రహించి రోడ్డుకి ఇరువైపులు ఉన్న కంపచెట్లను తొలగించడం జరిగింది. దీనితో సర్పంచ్ భూక్య రెడ్యా ను సాతాను గూడెం గ్రామ ప్రజలు అభినందించారు.

# ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ఈ సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసి, 80% కంటే ఎక్కువ మార్కులు సాధించిన, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల నుండి వచ్చిన ప్రతిభావంతులైన విద్యార్థులు ఎవరైనా మీకు తెలిస్తే,దయచేసి పేద మధ్యతరగతి నిరుపేద అభ్యర్థులకు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ మద్దతు ఇచ్చే 'ప్రేరణ' అనే స్వచ్ఛంద సంస్థను సంప్రదించగలరు.ఈ స్వచ్ఛంద సంస్థ ఒక రాత పరీక్షను నిర్వహిస్తోంది.ఆ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు తదుపరి చదువుల కోసం ఆర్థిక సహాయం అందించబడుతుంది.ఫారం పొందడానికి విద్యార్థులను ఈ ఈ నంబర్లకు ఫోన్ చేయగలరు.సరస్వతి – 9900906338, శివకుమార్, 99866 30301, బిందు – 99645 34667, www.infosys.com/infosys-foundation ఇది పేద విద్యార్థులకు వినియోగించుకోగలరని కోరుచున్నాము.

# నేడు కోదండరామ్ రాక



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి:** తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు కోదండరామ్ గురువారం నేలకొండపల్లి లో పర్యటించనున్నట్లు జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... పర్యటన వివరాలను వెల్లడించారు. టీజెఎస్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు జరిగే ర్యాలీ లో పాల్గొంటారని తెలిపారు. కూసుమంచి రోడ్ లో ఏర్పాటు చేసిన నూతన జెండా ను ఆవిష్కరిస్తారని తెలిపారు. అనంతరం స్థానిక భక్తరామదాసు ధ్యాన మందిరం ను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని ప్రకటించారు. 11 గంటలకు నేలకొండపల్లి లో జరిగే పాలేరు నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం లో పాల్గొంటారని తెలిపారు. కోదండరామ్ తో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్కుమార్, జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకర్రావు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న ఐదు మున్సిపాలిటీల ఎన్నికల పక్రియ

♦ పోలింగ్ సరళి, పోలీస్ బందోబస్త్ పరిశీంచిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** జిల్లాలో కొనసాగుతున్న ఐదు మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఎదులాపురం, వైరా, కల్లూరు, మధిర, సత్తుపల్లి మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఎన్నికల నేపథ్యంలో పలు పోలింగ్ స్టేషన్లను పోలీస్ కమిషనర్ సందర్శించారు. పోలీస్ బందోబస్త్ ఎన్నికల భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, రామానుజం, కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తో పోలింగ్ పక్రియ, బందోబస్త్ ఏర్పాట్లపై చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛా యుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.

# విద్యార్థులు పరీక్షలు అంటే ఆందోళన చెందవద్దు.


♦ మానసిక వైద్య నిపుణులు.





**కారేపల్లి, ఫిబ్రవరి 11,ప్రజా జ్యోతి:** విద్యార్థులు పరీక్షలంటే ఎటువంటి ఆందోలన చెందవద్దని ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ సోహెల్ అహ్మద్ అన్నారు. సింగరేణి మండల కేంద్రంలో గల తెలంగాణ మోడల్ పాఠశాలలో బుధవారం త్వరలో జరగబోవు ఇంటర్, పదో తరగతి విద్యార్థులకు జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ బి.రామారావు, మండల వైద్యాధికారి బి. సురేష్ తో కలిసి పరీక్షలకు విద్యార్థులు ఎలా చదువుకోవాలి, ఎలా పరీక్షలు రాయాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షోయెల్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు సమీపిస్తున్న సమయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దు. ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠ్యాంశాలను వారి సూచనల మేరకు శ్రద్ధతో క్రమ పద్ధతిలో పఠనం చేయాలి. అలాగనే తోటి విద్యార్థుల సలహాలు, సూచనలు కూడా పాటించాలి. సరైన సమయంలో శ్రద్ధగా చదివి ప్రశాంతంగా పక్షరాయాలని, బట్టి పట్టి పరీక్షలు రాసే విధానం మంచిది కాదు దాని వలన పరీక్షల్లో ఫెయిల్ అయ్యే అవకాశం ఉంటుంది, భవిష్యత్తులో పై తరగతులకు వెళ్లే అవకాశం ఉండదు అని అయన పేర్కొన్నారు. సమయానికి అనుకూలంగా క్రమశిక్షణతో ఉపాధ్యాయుల సూచన, సలహాల ప్రకారం శ్రద్ధగా చదివి పరీక్షలు ప్రశాంతంగా రాసి ప్రతి ఒక్కరూ అత్యధిక మార్కులతో పాస్ కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్ రావు, హెల్త్ సూపర్వైజర్ సరస్వతి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ జన హక్కుల పోరాట సమిత్రి మండల కమిటి ఎన్నిక



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి :** గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో నూతన కమిటి ని ఎన్నుకున్నారు. మండల కమిటి అధ్యక్షుడు గా గునగంటి రామ మూర్తి గౌడ్, ఉపాధ్యాక్షు లు గా పోలంపల్లి వీరయ్య, గడ్డం కుమార స్వామి, ప్రధాన కార్యదర్శి గా దంతాల రవిగౌడ్, కార్యదర్శులు గా బీసు వీరయ్య గౌడ్, అధికార ప్రతినిధి గా కొండా ధనయ్య. సోషల్ మీడియా కన్వీనర్ గా అనంతు నాగేందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సమ్మెట యుగంధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి జిల్లా అధ్యక్షుడు బండి నాగేశ్వర రావు నియమాకపు · . పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో చావా ముత్యాలరావు, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కోటిలింగాల జాతర పరిసరాలను పరిశీలించిన ఎంపీ ఓ.



**కారేపల్లి, ఫిబ్రవరి 11, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల కోటిలింగాల దేవాలయ పరిధిలో శివరాత్రి పర్వదినం రోజు నుంచి మూడు రోజులపాటు జరుగు జాతర జరుగు పరిసరాలను బుధవారం సింగరేణి ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో జాతర సందర్భంగా దుకాణాలు ఏర్పాటు చేసే విధానాలను, వాహనదారులు వచ్చిపోయే రహదారులను, పార్కింగ్ చేసి ప్రదేశాలను, భక్తులు గుడిలోకి వచ్చి స్వామివారిని దర్శించుకుని బయటకు వెళ్లే మార్గాలను పరిశీలించి ఆలయ కమిటీకి, గ్రామపంచాయతీ కార్యదర్శి కి పలు సూచనలు, సలహాలను చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆలేం వెంకటేశ్వర్లు, సర్పంచ్ దారావత్ హేమలత, కార్యదర్శి జి. నెహ్రూ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె కు సిద్దమైన కార్మికులు



**వేంసూరు ఫిబ్రవరి 11 ప్రజాజ్యోతి** సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలో గల పల్లెల్లో నేడు జరగనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె గూర్చి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ బుధవారం మర్లపాడు,వెంకటాపురం,భరణిపాడు,కందుకూరు,దుద్దుపూడి తదితర గ్రామాలలో ముమ్మర ప్రచారం చేశారు.కార్మికులను పని ప్రదేశాల వద్ద కలుసుకొని కరపత్రాలు పంచుతూ సమ్మె విశిష్టత ను వివరించారు.కార్మికులకు సమ్మె చేసే హక్కు,సంఘం పెట్టుకునే హక్కు,వేతనాలు పెంచుకున్నే హక్కు లేకుండా తెచ్చిన లేబర్ కోడ్లు రద్దు చేయాలని,విత్తన,విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ సమ్మె జరుగుతుందని రాజకీయాలకతీతంగా గురువారం జరగనున్న సకలజనుల సమ్మె,నిరసన ప్రదర్శనలో ప్రజలు పాల్గొనాలని మల్లూరు పిలుపునిచ్చారు.బీజేపీ మోదీ ప్రభుత్వ ఒంటెద్దు పోకడకు వ్యతిరేకంగా దేశ రక్షణ కోసం జరుగుతున్న మహత్తర పోరాటమే సమ్మె అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో:ఆరెంపుల హరిబాబు,పరసా అప్పారావు,షేక్ బాజీ,బింగి వేణు,కిస్త కొండయ్య,నల్లమోతుల శ్రీను,శివ,చీపి రామకృష్ణ,పూరేటి సుగుణరావు, తుంగా శేషయ్య ,మధు, రాజేశ్వరి, మారుతమ్మ, కోలా గోపి, మేకల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.